# సంబంధపదసోపానం

- దేవులపల్లి దుర్గాప్రసాద్



'ఇల్లు కట్టి చూడు - పెళ్లి చేసి చూడు' అని పెద్దలు ఏ ముహూర్తాన అన్నారో కాని, ఆ రెండే పని అనుభవైక వేద్యమైనది. కాని, చిన్న కరెక్షన్ ఏమిటంటె, ఈ రోజుల్లో సంబంధం కుదరడమనేది అత్యంత క్లిష్టమైన పని. ఆ తర్వాత పెళ్లి పనులకు బోల్డన్ని ఏజెన్సీలు మేమున్నామంటే, మేమున్నామంటూ మనకి సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాయ్.

*** *** ***

ప్రముఖ రచయిత శ్రీ నరసింహమూర్తి గారు వారి ఉద్యోగ విరమణనాడు, అందరికీ సవినయంగా మనవి చేసుకున్నారు - ఎలా? ఇలా - "ఇన్నాళ్లూ మీ అందరితో కలిసి పనిచేసి, రేపట్నుంచి ఇక ఈ ఆఫీసుకు రానవసరంలేదు అని నా చేతిలోని ఈ కాగితం నాకు చెప్తోందనే విషయం నా కెంతో దుఃఖం కలిగిస్తోంది. ఒక బాధ్యత గల ప్రభుత్వ అధికారిగా నేను సైతం నా దేశానికి నా వంతు కర్తవ్యాన్ని నిర్వహించాను. అది నా కెంతో తృప్తిగా ఉంది. అంతేకాకుండా నేను ఒక రచయితని అనే విషయం మీ కందరికి తెలుసు. ఓ మధ్యతరగతి కుటుంబీకుడి సమస్యలనేకం నేను నా కథలలో ప్రతిబింబించాను. వాటిలో "ఆడపిల్ల పెళ్లి" అనేది ఎప్పుడూ ఒక తీరని సమస్యే. ఎందుకంటే ఈ వరకట్న దురాచారం అనేది మన సంఘంలోంచి ఎప్పటికీ పోదు గనుక. అయితే ఆ సమస్యను నేను ఒక్కడిని పరిష్కరించలేను కదా? నా వంతు సేవగా నా పిల్లలకి కట్నం తీసుకోనని మనవి చేస్తూ, నాకు, నా విధి నిర్వహణలో సహాయ, సహకారాలందించిన మీ అందరికి నా కృతజ్ఞతాభివందనాలందిస్తూ, సెలవు తీసుకుంటున్నాను."

ఆ హాలంతా చప్పట్లతో మారుమోగింది.


మూర్తి గారిని ప్రతి ఒక్కరు అభినందించారు.

మూర్తి గారు మెట్లన్నీ దిగి, బయటికి వస్తూ, వెనక్కి తిరిగి ఆ ఆఫీసు భవంతిని ఒక్కసారి మనసారా చూసుకున్నారు. ఏదో దుఃఖం. మరి ముప్పై అయిదేళ్ల అనుబంధం ఆ ఆఫీసుతో. ఆ ఆఫీసులోని ప్రతి చెట్టు, ప్రతి పుట్ట, ప్రతి ఫైలు, ప్రతి విషయం ఆయనకి తెలిసినవే.

*** *** ***

శ్రీవారు ఆ రోజు ఆఫీసు నుంచి కొంచెం ఆలస్యంగా వస్తారన్న విషయం మహాలక్ష్మికి ముందే తెలుసు. సాయంత్రం ఏడు అయింది. అబ్బాయి బాలసుబ్రహ్మణ్యం ఆఫీసు నుంచి వచ్చి, సాయంత్రం ప్రాక్టీసుకి వెళ్లిపోయాడు. రెండో వాడు మోహనకృష్ణ ఇంట్లో పేపరు చూస్తున్నాడు. ఒక్కర్తే అమ్మాయి. అల్లుడు బొంబాయిలో మంచి కంపెనీలో ఉద్యోగం. నెలకో ఎనిమిది వేలు జీతం. ఎలాంటి చీకు, చింతా లేని కుటుంబం. రిటైర్ అయిన వెంటనే పెద్దవాడి పెళ్లి చేయాలని ముందే అనుకున్నారు మూర్తిగారు.

చేతిలో బుకేతో ఇంటికి చేరుకున్నారు మూర్తి గారు. అయన్ని గుమ్మం దగ్గరే ఉంచి, దిష్టితీసి లోపలికి రమ్మంది మహాలక్ష్మి. 'పెద్దవాడి పెళ్లికి వధువు కావలెను అని పేపర్లో ప్రకటన ఇచ్చి వచ్చానోయ్' అన్నారు మూర్తి గారు, వంట గదిలో ఉన్న శ్రీమతి చెవిన పడేలా.




నేను ఒక రిటైర్డ్ ఆఫీసరుని. నాకు ఒక అబ్బాయి, ఇద్దరమ్మాయిలు. ఒకమ్మాయి పెళ్ళి సర్వీసులో ఉండగానే చేసేశాను. రిటైర్ అయ్యేప్పటికి చేతిలో పెన్షన్, కంటి ముందు పెళ్ళి కావలసిన పిల్ల మిగిలాం. అబ్బాయి పెళ్ళి, అమ్మాయి పెళ్ళి కన్నా ముందే అయిందనుకోండి. వాడు కూడా మంచి ఉద్యోగం చేసుకుంటూ, వాడి పాట్లేవో వాడు పడుతున్నాడు.

రోజూ నాకు పేపరు చూడటం అంటే మహా ఇష్టం. నిలిచిపోయిన అభివృద్ధి పనులు, పెద్దవాళ్లు తీసుకునే తప్పుడు నిర్ణయాలకు బలైపోయే బడుగువర్గాలు, తరిగిపోతున్న ద్రవ్యోల్బణపు రేటు, మార్కెట్లో పెరిగిపోతున్న ధరలు, ఈ రెండిటికి కుదరని లంగరు... ఇత్యాది విషయాలు చదివి, ఎదురుగా మా అబ్బాయి ఉంటే, వాడిని ఏ చీఫ్ మినిష్టర్‌గానో, ప్రధానమంత్రిగానో భావించి, 'ఈ అస్తవ్యస్థకి నువ్వే కారణం' అంటూ తిట్టి పడేస్తాను. అందుకే రోజూ పేపర్ రాగానే, "వీడి పని అయింది, ఇవాళ మళ్లీ" అంటూ మా అబ్బాయి గురించి, మిగిలిన కుటుంబ సభ్యులు చెవులు కొరుక్కోవడం కద్దు.

ప్రొద్దుటే వచ్చిన పేపరుని తీసుకుని, "కళ్యాణ వేదిక" అనే కాలమ్‌ని తిరగేశాను. పెళ్లి కావలసిన రెండో పిల్లకి ఓ తాడు, బొంగరం ఉన్నవాడిని చూసి ముడివేస్తే, నా బాధ్యత ముగుస్తుంది. కాని, సంబంధం దొరకడం అనేది మహా కష్టం అయిపోయిందంటే నమ్మండి. జాతకాలు, చాదస్తాలు, మూఢనమ్మకాలు కుదిరాక, పిల్ల ఫోటో నచ్చాలి. అప్పుడు పిల్లని చూసుకోవడమనే ఘట్టం. ఆ తర్వాత పిల్ల నచ్చాలి. పిదప కట్నాలు, కానుకలు, ఆడపడుచు లాంఛనాలు ఇవన్నీ కుదరాలి. అమ్మాయి కనీసం డిగ్రీ చదివి, ఉద్యోగం చేస్తూ, అదీ గవర్నమెంటులోనే సుమా, అందంగా ఉండి, ఆస్థి కలిగి ఉంటే చాలు. మిగతావన్నీ ఎలాగోలా సర్దుకుపోవచ్చు. పరమపదసోపాన పటంలాప్రతి అడుగు చూస్తూ, చూస్తూ వేయాలి. నిచ్చెన దొరికిందని పొంగిపోకూడదు, ఏ క్షణంలోనైనా పాము కాటుకి గురై మళ్లీ మొదటి గడికి చేరుకునే ప్రమాదముంది.

కళ్యాణ వేదికలోని ఒక్కొక్క సంబంధాన్ని పరిశీలించసాగాను. "నేతి, నేతి" వాదాన్ని అమలుపరిస్తే ఆఖరికి ఒకటో, రెండో మిగులుతాయి. సంబంధాలు ఈ విధంగా ఉన్నాయ్.

"ఆరడుగుల పొడుగు ఉండి"... మనమ్మాయి ఐదడుగులే ఉంది.

"అమెరికాలో ఇంజనీరైనవరుడికి, ఎంబిబిఎస్ చదివిన అమ్మాయి...." మనమ్మాయి డాక్టర్ కాదు.

"60 సంవత్సరాల వయస్సు కలిగి, రెండుసార్లు విడాకులు పొంది, మంచి పొజిషన్‌లో ఉన్న వ్యక్తికి, 18 సంవత్సరాల వయస్సు గల...." ఇంక ఇది చదవనవసరంలేదు.

"కట్న ప్రసక్తి లేకుండా...." అంటూ మొదలైంది మరో ప్రకటన,

"కట్న ప్రసక్తి లేకుండా ఏదైనా బ్యాంక్‌లో కనీసం ఆఫీసర్‌గా ఉన్న వధువు కావలెను."

"ఆస్తి కలిగి ఉండి, ఏకైక సంతానమైన వధువు కావలెను, కుల, మత, కట్న ప్రసక్తులు లేవు...."

"ఆహా? ఇంత విశాల హృదయులున్న మన పవిత్ర భారతదేశంలో, ఇంకా వరకట్నం దురాచారం ఉంది అంటే ఎవరు నమ్ముతారు చెప్పండి. బ్యాంక్‌లో ఆఫీసరైతే చాలు, కట్నం అక్ఖర్లేదు. ఆస్తి కలిగిన ఏకైక సంతానమైతే చాలు కట్నం అక్ఖర్లేదు. ఉంతటి ఆదర్శ పురుష పుంగవులని ఎదురుగా పెట్టుకుని ఇంకా మన మహిళా మండలి సభ్యులంతా కట్నాలు పోవాలని కేకలేస్తారేమిటండి?" ఈ విధంగా కళ్యాణ వేదిక మీద అటూ, ఇటూ తిరగగా, నాకు కావలసిన, అంటే మా అమ్మాయికి సరిపోయే సంబంధం ఒక్కటి దొరికింది. దాని వివరాలివి -

"ఆస్తి కలిగి, చార్టర్డ్ ఎకౌంటెన్సీ కోర్సు చేసి, ఒక ప్రముఖ సంస్థలో అకౌంట్స్ ఆఫీసరుగా పనిచేస్తున్న 27 సంవత్సరాల, వైదీక వెలనాడు వరునకు అదే శాఖకు చెందిన డిగ్రీ చదివిన వధువు కావలెను. వివరాలకు సంప్రదించండి 'బాక్స్ నంబర్ 420."

ఈ ప్రకటనలో అన్నీ నాకు సరిపోయే వివరాలే. 'ఈ సంబంధం సంగతి చూద్దాం' అనుకుంటూ స్నానానికి లేచాను.

*** *** ***

"మీ ఉద్యోగ విరమణానంతర జీవితం ప్రశాంతంగా సాగుకాక" అని ఆంగ్లంలో అంటూ బాలసుబ్రహ్మణ్యం ఇంట్లోకి వచ్చాడు.

"ఎలా జరిగింది నాన్నగారు, మీ ఫంక్షన్?" అంటూ ప్రశ్నించాడు.

"బాగా జరిగిందిరా, 35 ఏళ్ల నుంచి పని చేస్తున్న ఆఫీసును వదిలిపెట్టాలంటే ఎంతో బాధ కలిగిందిరా. ఇక రేపట్నించి ఆ రొటీనే లేదనే విషయం నన్ను కలవరపెడుతోందంటే నమ్ము" అన్నారు మూర్తిగారు.

"భలేవారండీ, ఎంతటి వారైనా ఏదో ఒక రోజుకి రిటైర్ అవ్వలసినదే కదా? కాకపోతే కొంచెం ముందూ, వెనుక అంతే" అంటూ ధైర్యం చెప్పాడు బాలు.

"ఆc! ఒరేయ్, వస్తూ వస్తూ ఫలానా పత్రికలో వధువు కావలెను అని నీ కోసం ఓ ప్రకటన ఇచ్చి వచ్చానురా. బహుశా: ఈ వారం పత్రికలో ప్రకటన, ఆ తర్వాత మనింటికి కొన్ని అప్లికేషన్లు వస్తాయి. కాబట్టి, ఎంపికకు సిద్ధంగా ఉండు. పద, భోజనాలకి లేద్దాం" అంటూ కదిలారు మూర్తిగారు.

*** *** ***

"శ్రీ బాక్స్ నెం. 420 గారికి,,

"మీ వివాహ ప్రకటన ది.... నాడు ఫలానా పేపర్లో చూశాను. నేను ఒక రిటైర్డ్ ఆఫీసరుని. నాకు ఒక అబ్బాయి, ఇద్దరు అమ్మాయిలు. అబ్బాయి పెళ్లి, పెద్దమ్మాయిపెళ్లి అయ్యాయి. ఇప్పుడు రెండవ అమ్మాయి పెళ్లికి ఉంది. మీరు పేపర్లో వధువుకు కోరిన అర్హతలు మా అమ్మాయికి ఉన్నాయి. అందువలన తరువాత కార్యక్రమం ఏ విధంగా ఉండాలో క్రింది ఎడ్రస్‌కి తెలియజేసినట్లైతే ఆ విధంగా నడుచుకొనువాడను.

"మరి శెలవు.
"భవదీయుడు,
"ప్రకాశ్‌రావ్


"శ్రీ ప్రకాశరావ్ గారికి,

"మీ అమ్మాయి ఫోటో, జాతకంతో క్రింది ఎడ్రస్‌లో నన్ను ముందుగా ఫోను చేసి సంప్రతించగలరు.

"మీ
"నరసింహమూర్తి.

ఉత్తరానికి వెంటనే జవాబు వచ్చినందుకు నాకెంతో ఆనందం వేసింది. కాని, పెళ్లి వారుండేది వనస్థలిపురంలో. వస్థలిపురం మా ఇంటికి చాలా దూరం. వనస్థలిపురాన్ని 'అవస్థలపురం' అని అందరూ అంటూంటారు. 'మీ పురం హైదరాబాద్‌కి దగ్గరా? విజయవాడకి దగ్గరా?' అని వనస్థలిపురం వాసులను మేము అప్పట్లో ఆటపట్టించే వాళ్లం. దూరమైనా, భారమైనా వెళ్లడం తప్పదు.

అమ్మాయి ఫోటో, జాతకం నా డైరీలో పెట్టుకుని, నరసింహమూర్తి గారికి ఫోను చేసి, వాళ్లింటికి బయల్దేరాను. ఇల్లు వెతుక్కోనవసరం లేకుండా తేలికగా దొరికినందుకు




సంతోషమేసింది. అప్పుడే ఈ సంబంధం విషయంలో నేను సంతోషపడడం రెండవసారి. ఈ క్షణంలో, ఏ విషయంలో బెడిసికొడుతుందో తెలియని సంబంధంలో నేను, నా సంతోషాలు.

ఆలోచన్లోంచి బయటపడి కాలింగ్ బెల్ కొట్టాను. ఎవరో స్త్రీ వచ్చి తలుపు తీశారు.

"నేను..." అంటూ పరిచయం చేసుకునే లోపున.

'రండి, కూర్చోండి..." అంటూ సాదరంగా ఆహ్వానం.

కూర్చుని, ఇల్లంత పరిశీలించడం ప్రారంభించాను. ఇల్లు కొత్తగా కట్టించినట్లున్నారు. ఇంకా సిమెంట్ గోడల వాసనలు పోలేదు. ఒక మూలకి ఓ రంగుల టి.వి. సోఫా సెట్, ఓ షోకేసు, అందులో అందమైన బొమ్మలు. ముందు గది చూసి వాళ్ల తాహతుని అంచనా వేయలేకపోయినా, మధ్యతరగతికి ఓ మెట్టుపైనే ఉన్న వాళ్లనిపిస్తోంది.

"నమస్కారం..."

అంటూ కర్టెన్ తీసుకుని రంగ ప్రవేశం చేశాడు ఓ వ్యక్తి. బహుశా అయనే ఆ ఇంటి యజమాని అయి ఉండాలి.

నేను ప్రతి నమస్కారం చేశాను.

"నేను ప్రకాశరావుని." నన్ను పరిచయం చేసుకున్నాను.

"నేను నరసింహమూర్తిని. మిమ్మల్ని కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది" అన్నాడు ఆయన.

ముందుగా అసలు విషయంలోకి రాకుండా, మా స్వగ్రామం, ఇంటి పేరు, గోత్రం, నేను, నా ఉద్యోగం ఇలాంటి వివరాలన్నీ అయనకి చెప్పి, అవే వివరాలు ఆయన నుండి రాబట్టాను. అబ్బాయిని చూద్దామంటే కనబడలేదు. ఆఫీసుకు వెళ్లి ఉంటాడు బహుశా.

"అమ్మాయి ఫోటో, జాతకం తీసుకొచ్చారా?"

"ఆఁ" అంటూ నా డైరీ లోంచి ఆ రెండూ తీసి ఆయన చేతిలో ఉంచాను. ఒక్కసారి ఫోటోని చూశాడు. ఆ తర్వాత జాతక చక్రాన్ని పరిశీలించడం ప్రారంభించాడు.

"మీకు జాతకాలు కలిశాయో, లేదో చూడడం వచ్చా?" నా ప్రశ్న.

"అబ్బేం ఏం లేదు. ఏదో కొంచెం అ.శాస్త్రంతో పరిచయం. మా అబ్బాయి జాతక చక్రం కూడా ఇస్తాను. మీరు కూడా ఎవరైనా పండితులకి చూపించండి. ఇక్కడ మా సిద్ధాంతి గారు ఒకాయన ఉన్నారు. ఆయనకు ఇవి చూపిస్తాను. ముందు జాతకాలు కలిస్తే మనం తర్వాత కార్యక్రమానికి సిద్ధమవ్వొచ్చు." అంటూ ఇక మీరు వెళ్లిరావచ్చు అన్నట్టు ఒక చూపు చూశాడు.

"నరే! నేనేం వీళ్లింట్లో మకాం వేయడానికి రాలేదు కదా" అనుకుంటూ.

"మళ్లీ ఎప్పుడు కలవమంటారు?" అని ప్రశ్నించాను.

"ఓ మూడు రోజుల్లో ఇలాగే ఫోను చేసి రండి."

"మరి సెలవు" అంటూ లేచాను.

ఓ కరచాలనం.

*** *** ***

మూడు రోజులయ్యాక తిరిగి ఫోను చేశాను. రమ్మని ఆహ్వానం. జాతకాలు కుదిరాయో, లేదో ఫోన్లో చెప్తే సరిపోయేది కదా? మళ్లీ నన్ను అవస్థలకి గురిచేయకుండా. మామూలుగా దానం ఇచ్చేవాడి చేయి పైన ఉంటుంది. కానీ, ఈ కన్యదాన విషయంలో, పై చేయి ఎప్పుడూ దానం స్వీకరించే వాడిదే.

మళ్లీ రెండవసారి అయనింటికి చేరుకున్నాను.

ఆయన డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుని ఉన్నాడు. చెరగని క్రాపుతో, చిరునవ్వు చిందిస్తూ, ఎండలో పడి రావడం మూలాన జుట్టు చెరిగిపోయి, నుదుటి మీద స్వేదంతో నేను. మా ఇద్దరినీ పక్కపక్కన నిలబెడితే ఎవరు ఆడపిల్ల తండ్రో,ఎవరు పెళ్లికొడుకు తండ్రో తేలిగ్గా తెలుసుకోవడానికి వీలుగానే ఉన్నాం.

"రండి" అంటూ ఆహ్వానించి, "ఎండనపడి వచ్చారు, మంచి నీళ్లు కావాలా?" అని అడిగి, నా చేత నీళ్లు తాగించాడు ఆయన.

ఎక్కువ ఆలస్యం చేయకుండా విషయానికి వస్తూ -

"జాతకాలు కుదిరాయి. మీరు కూడా ఎవరికైనా చూపించారా?"

"లేదండి, మీరు చూపిస్తాను అన్నారు కదా?"

"నరే! ఇక పెళ్లి చూపులు ఏర్పాటు చేయండి. ఓ రెండు రోజులు తర్వాత మీరు ఫోన్ చేస్తే, మాకు ఏ సమయంలో వీలుగా ఉంటుందో తెలియజేస్తాను."

ఇదే విషయాన్ని ఫోనులో నాకు చెప్పొచ్చు కదా? జాతకాలు కుదిరినందుకు నాకు కాస్త సంతోషంగా ఉన్నా ఇలా ఈ విషయాన్ని అంత దూరం నుండి నన్ను రప్పించి, నాకు సముఖంలో తెలియజేయడం అనేది, నన్ను అనవసర శ్రమకి గురిచేయడమనే అనిపించింది. ఇంతకీ నాకు జాతకాలు కుదిరినందుకు సంతోషం ఎందుకంటే, పెళ్లిచూపులు అయిన తర్వాత, జాతకాలు కుదరని కారణంగా మీ సంబంధం మేం వదులుకోవలసి వస్తోందని అనే అవకాశం వాళ్లకి లేకుండా పోయినందుకు.

*** *** ***

తిరిగి వాళ్లింటికి రెండ్రోజుల తర్వాత ఫోను చేస్తే, ఫోనులో "ఆఁ నేను నరసింహమూర్తిని మాట్లాడుతున్నాను. రేపు ఉదయం 10 గంటల లోపు పెళ్లి చూపులు ఏర్పాటు చేయండి. రేపు 8.30 - 9 గంటల లోపున మమ్మల్ని తీసుకురావడానికి ఎవరినైనా పంపిస్తే, మేం సిద్ధంగా ఉంటాం."

పెళ్లి చూపులు ఎన్ని గంటలకు జరగాలో, వాళ్లు చెప్తే మనం సరే అనాలి. ఆ తర్వాత ఎవరైనా ఇస్తే! ఇల్లు వెతుక్కుని రావడం చేతకాదు. మొగాడ్ని కన్నందుకు అది మా హక్కు, ఆడపిల్లని కన్నందుకు అది మీ బాధ్యత అన్నట్లు మాట్లాడుతారు కొంతమంది. మొదట్లోనే ఇలా ఉంటే, ముందుముందు ఇంకా ఘర్షణకు గురికావలసి వస్తుందని నన్ను నేను సముదాయించుకుని, రేపటి పెళ్లి చూపులకు ఏం కావాలో మా ఆవిడతోను, అమ్మాయితోను చర్చకు దిగాను.

ఉదయం పది గంటలు అంటే ఏదీ కాని వేళ. అంటే అప్పుడు టిఫిన్ ఇవ్వడం అనేది మరీ టిఫిన్‌కి మితిమీరిన సమయం. బహుశః అబ్బాయి ఈ తతంగం కానిచ్చి, ఇట్నుంచి ఆఫీసుకు వెడతాడేమో? ఒకవేళ మనం ఎంతో హైరానపడి, వాళ్లకి ఏదో ఒక టిఫిన్ తయారుచేశామే అనుకోండి, వాళ్లు చిటికెన వేలు గోరుతో, పరమనాజూకుగా తీసుకుని, నాలుక చివరన రాసుకుని ఆ టిఫిన్ ముగించే ప్రమాదముంది. ఈ అరిస్టోక్రటిక్ సమాజంలో పెట్టింది పూర్తిగా తినకపోవడం, ఆకలేసినా కిక్కురుమనకపోవడం సభ్యత. ఇదంతా ఎందుకు, టీ, బిస్కట్స్ ఇస్తే సరిపోతుందని ముగ్గురం అనుకున్నాం.

తెల్లవారగానే మా ఆవిడని, అమ్మాయిని వాళ్లు వచ్చేసరికి సిద్ధంగా ఉండమని చెప్పి, నేను మళ్లీ విక్రమార్కుడిలా వాళ్లింటికి బయల్దేరాను. వెళ్లేప్పటికి సిద్ధంగానే ఉన్నారు, అబ్బాయి, అతని తల్లిదండ్రులు. అబ్బాయి బాగానే ఉన్నాడు.

"ఇదుగోరా.. నీకు కాబోయే మామగారు" అంటూ నన్ను పరిచయం చేశారు.

'నన్ను ఇలా పరిచయం చేయడం ఎంతవరకు సమంజసం' అని నేను ఆలోచించుకోసాగాను. ఒకవేళ అమ్మాయి ఫోటో చూసి, జాతకాలు కుదరడం వలన, అమ్మాయి చూడడం అనేది కేవలం ఒక సంప్రదాయంగా భావిస్తూ, సంబంధం స్థిరపరచుకుందామని వాళ్లనుకుంటున్నారా? అనిపించింది నాకు. లేనిపోనివి ఊహించుకోవడం అనవసరమని, ఆలోచన్లాపి... పదండి వెళ్దాం అన్నాను.

ఓ రెండు ఆటోలు మాట్లాడి, అక్కడి నుంచి మా ఇంటికి చేరాం.

ఇప్పుడింక పెళ్లి చూపులు అనే ముఖ్యఘట్టం.

అమ్మాయిని కేవలం ఓ అయిదు నిముషాలు చూసి, అబ్బాయి, తనకు నచ్చింది, లేదు అనే విషయాన్ని చెప్పేస్తాడు. ఈ నచ్చడం అనే భావన చాలా చిత్రమైనదిలా నాకు అనిపిస్తుంది. అమ్మాయి అభిప్రాయాలు, సరదాలు ఇలాంటివి పరిగణనలోకి తీసుకోవడం సాధారణంగా జరగదు. జాతకాలు కలవడం, ఓ మంచి సాంప్రదాయకమైన కుటుంబం అవడం, అమ్మాయి చూడడానికి అందంగా ఉండడం, ఆపైన కట్నం అనే ఆకర్షణ. ఈ నాలుగు బాహ్యపరమైన విషయాలు పెళ్లి చూపుల్లోని నచ్చడం, నచ్చకపోవడం అనే తుది నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయి. 'మనసు' అనే కనబడని విషయం గురించి మనిషి ఆలోచించడం మరుస్తున్నాడేమో. "ఒకరి నొకరు అర్థం చేసుకోవడం"లా ఈ నాలుగు విషయాలు మనకు ఏ రకంగానూ సహకరించవు. మౌలికమైన దాన్ని వదిలేసి, అనవసరమైన విషయాలకు మనుషులు ప్రాధాన్యతని ఇవ్వడం జరుగుతోంది... అనుకుంటూ ఆలోచనల్లోంచి నేను బయటకు వస్తూ, వాళ్లని మా ఇంటి లోపలికి తీసుకు వచ్చాను.

*** *** ***

పరిచయాలు, గౌరవాలు, మర్యాదలు పూర్తయ్యాయి.

టీ, బిస్కట్లు కూడా పూర్తయ్యాయి.

"ఇంక అమ్మాయిని తీసుకురండి..." పెళ్లికొడుకు తల్లిగారు.

మా అమ్మాయి వచ్చి కుర్చీలో కూర్చుంది.

అంతా నిశ్శబ్దం. అబ్బాయి తల్లిగారే నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ...

"నీ పేరేమి టమ్మాయ్?"

"మంజుల"

"ఎంతవరకు చదువుకున్నావ్?"

"బి.కాం."


"ఉద్యోగం చేయాలని ఉందా?" నరసింహమూర్తిగారి ప్రశ్న.

"మంచి జాబ్ వస్తే, చేయాలని ఉందండి."

"వంట చేయడం వచ్చా?" తల్లిగారి ప్రశ్న.

"వచ్చండి.. ఇంట్లో పనులు చేయడం, అవీ నేర్చుకుంది." అంటూ నా శ్రీమతి సమాధానం.

"ఎందుకంటే, ఈ చదువుల్లోపడి పిల్లలు




వంటా, వార్పూ నేర్చుకోవడం మరచిపోతున్నారు. మా అమ్మాయీ అంతే. పెళ్లయ్యేదాకా భోజనం అయ్యాక కంచం కూడా తీసేది కాదు" అన్నారు తల్లిగారు.

వంట చేయడం రావాలి అంటున్నారో, అఖ్ఖర్లేదు అంటున్నారో, రాకపోవడాన్ని సమర్థిస్తున్నారో, ఖండిస్తున్నారో నాకు పూర్తిగా అర్థం కాలేదు.

"ప్రస్తుతం ఏం చేస్తున్నావమ్మాయ్?" మూర్తిగారు.

"షార్ట్‌హాండ్ నేర్చుకుంటున్నానండి."

అంత కలిసి అమ్మాయి మీద దాడి చేస్తున్నట్లు నా కనిపించి, నేను అబ్బాయిని కొన్ని ప్రశ్నలేయడం ప్రారంభించాను. ఓ అరడజను ప్రశ్నలు వేసి, అబ్బాయి నుండి సమాధానాలు రాబట్టేసరికి, మా అమ్మాయి కాస్త సర్దుకున్నట్లు కనబడింది.

"పాట వస్తే ఒకటి పాడమ్మా.." తిరిగి అబ్బాయి తల్లిగారే.

"రాదండి."

"నువ్వు కూడా అమ్మాయిని ఏదైనా అడగరా" అంటూ అబ్బాయిని ప్రోత్సహించింది తల్లిగారు.

"మీ రడుగుతున్నారుగా." అంటూ సమాధానించాడు అబ్బాయి.

"ఇక వెళ్లి వస్తాం" అంటూ లేచారు.

వాళ్లతో పాటు నేనూ బయటకు నడిచాను.

"ఎల్లుండి పొద్దున ఒకసారి ఇంటికి రండి, ఏ విషయమూ చెప్తాం" అంటూ సెలవు తీసుకున్నారు.

*** *** ***

పరీక్షలకి తయారు అవడం, పరీక్ష అవడం.. అయింది. ఇంక ఫలితాలు మిగిలాయి. పెళ్లిచూపుల ఘట్టం ఎలాంటి అవకతవకలు లేకుండా ముగిసింది. పెళ్లికొడుకు పార్టీ వాళ్లు అమ్మాయి నచ్చింది లేదా నచ్చలేదు అనబడే కవళిక వాళ్ల ముఖాల్లో కనబడకుండా జాగ్రత్తపడ్డారు. అంతకుముందు చూసిన రెండు, మూడు సంబంధాలు ఆఖరి దశలో చేజారిపోయినందున, ఈ సంబంధం కుదిరితే బాగుండుననే ఆశ నాలో ఉంది. వాళ్లే విషయం చెప్తారో అనే టెన్షన్ కొంత.

మళ్లీ వాళ్లిల్లు చేరుకున్నాను. వాళ్లింటికి రావడం అది అప్పుడే నాల్గోసారి. ఆ విధంగా ఈ పెళ్లికొడుకు అనే సూర్యుడు చుట్టూ ఆడపిల్ల తండ్రి అనే గ్రహం ఓ ఐదారుసార్లు తిరగందే ఏ విషయమూ తేలదేమో.

కాలింగ్ బెల్ కొట్టగానే తలుపు తీసి, "రండి, కూర్చోండి" అంటూ ఆహ్వానించారు అబ్బాయి అమ్మగారు.

నేను టీపాయ్ మీద ఉన్న ఆ రోజు దినపత్రిక చూస్తూ కూర్చున్నాను. ఇంతలో పెళ్లికొడుకు మార్కెట్ నుంచి కూరలు తీసుకుని వచ్చినట్లున్నాడు. నన్ను పలకరించకుండా సరాసరి లోపలికి వెళ్లాడు. మనుషులంతా కొంచెం సీరియస్‌గా ఉన్నట్లే అనిపించింది. "నమస్కారం" అంటూ నరసింహమూర్తి గారు ఓ పెన్ను, పుస్తకం పట్టుకుని నా ముందు సీట్లో కూర్చున్నారు.

ఓ చిర్నవ్వు.

కొంచెం మౌనం.

కొన్ని కుశల ప్రశ్నలు.

"అమ్మాయి ఇంట్లో అందరికీ నచ్చిందండి." నరసింహమూర్తి ఎంత చల్లని వార్త చెప్పారని మనసులోనే ఆనందించాను.

"మీరు కట్న కానుకలు ఎంత ఇద్దామనుకుంటున్నారు?" ఆయన తరువాత ప్రశ్న.

సాధారణంగా అమ్మాయి నచ్చితే, ఈ కట్న కానుకల బేరసారాలు అనేవి విడిగా మరో రోజు జరుగుతాయి. ఆయన అనుకోకుండా ఈ విషయం లేవనెత్తేసరికి, నేను జవాబు ఏం ఇవ్వాలో అర్థం కాలేదు. నేను కొంచెం టైమ్ తీసుకుంటున్న విషయాన్ని ఆయన గ్రహించి, మళ్లీ ఆయనే "నేను ఇలా అడుగుతున్నానని, మీరు మరోలా అనుకోకండి. మీ సంబంధంతోపాటే

మరో మూడు నంబంధాలని మా అబ్బాయికి చూడడం తటస్థించింది. వీటిలో ఏదో ఒకటి సెటిల్ అంకె చేసుకోవాలనుకుంటున్నాం. ,మీరు ఇవ్పుడు ఏదో ఒక అంకె చెప్పి, ఆ తర్వాత అంత నేను ఇచ్చుకోలేను అని అన్నా నేను ఏమీ అనుకోను. ఇవ్పుడో అంకె చెప్పి దానికే కట్టుబడి ఉండాలని ఏమీలేదు" అని ఒక్కసారి ఊపిరి పీల్చుకున్నారు.

చూచాయగా ఆయన ఉద్దేశ్యం గ్రహించగలిగాను. చూసిన నాలుగు నంబంధాలలో ధర ఎక్కువగా పలికే నంబంధం ఖరారు,చేసుకునేలా ఉన్నారనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితులలో నేను ఏదో ఒక నంఖ్య చెప్పడం అనేది చాలా కష్టమైన పని. నరే ఏదో, ఒకమాట చెప్పే ముందు, మరికొన్ని ప్రశ్నలడుగుదాం అనిపించింది.

"నేను ఏమిచ్చుకోగలను అనేది కాదండి. మీరు ఎంతలో ఉన్నారు అనేది కొంచెం చెప్పండి."

"అదేం లేదండి. మీకు కొంచెం అయిడియా ఉంటుంది కదా. మీరు నుమారు ఎంతివ్వగలరు అనేదాని గురించి. అదే అంకె చెప్పండి."

"పోనీ, మిగిలిన నంబంధాల వారు ఎంతలో ఉన్నారు?"

"పోటీ వద్దండి."

ఎందుకంటే ఆ నంగతి తెలిస్తే ఈ బేరం, వేలంగా మారుతుందని ఆయన భయం. కుదిరిన జాతకాలు, నంప్రదాయకమైన కుటుంబం, నచ్చిన అమ్మాయి... ఇవన్నీ పక్కన పెట్టి, ఈయన ఈ కట్నాన్ని ఇంతగా పట్టుబట్టడం అనేది నా కెందుకో బాధ కలిగిస్తోంది. అంటే కట్నం లేకుండా మా అమ్మాయిని వాళ్ల అబ్బాయికి చేసుకోవాలనేది నా ఉద్దేశ్యం ఎంత మాత్రమూ కాదు. ఈ మూర్తి గారు ఒక రచయితని నాకు తెలును. వరకట్నం ఇతివృత్తంగా ఈయన రాసిన కథలు నేను చదివినట్లు గుర్తు.

"ఎదుటి మనిషికి చెప్పేటందుకు నీతులు ఉంటాయి" అని ఆత్రేయ ఓ పాటలో అంటాడు. తను సిద్ధాంతపరంగా వరకట్న మనేది ఓ సాంఘిక దురాచారమని రచయితగా నమ్మాడు. అయినంత మాత్రాన సి.ఎ. అయిన తన అబ్బాయికి కానీ కట్నం పుచ్చుకోకుండా పెళ్లేచేసేటంత నంఘ నంన్కర్త కాదు. నంఘంలోని కుళ్ళుని ఎత్తి చూపేవారు కొందరైతే, పాత్రల్లో వారు మరికొందరు. ఈయన మొదటి కోవకి చెందిన వ్యక్తి. నేను మళ్లీ అదే ప్రశ్నను, వేరే రకంగా వేశాను.

"మీరు ఎంత ఊహిస్తున్నారు అనే విషయాన్ని నాకు చెప్పండి. నేను అంత బరువు తూగగలనో, లేదో మీకు చెప్తాను." నేను ఒక నంఖ్య చెప్పడానికి కొంత జాప్యం చేస్తున్నానని ఆయన గ్రహించాడు.

నా కెందుకో ఒక మొత్తం చెప్పటం అనేది అంత ఇష్టం లేదు. ఆయన ఎంతలో ఉన్నాడో తేలడం లేదు. నేను చటుక్కున ఓ అంకె నోరు జారితే. వాళ్లు ఏ స్థాయిలో ఉన్నారో, ఏమో. నిజానికి మా అమ్మాయికి ఇప్పటికే చాలా నంబంధాలు చూశాను. ఏ నంబంధం ఇంత దూరం రాలేదు. పిల్ల ఫోటో నచ్చాలి. జాతకాలు కుదరాలి. నంప్రదాయం నచ్చాలి. అమ్మాయి నచ్చాలి. ప్రస్తుత నంబంధంలో ఇవన్నీ వాళ్లకి నచ్చాయి. ఈ పెళ్లి నంబంధం అనే పరమపద సోపాన పటంలో కట్నం అనే అతి పెద్ద పాము దగ్గర ప్రస్తుతం నేను ఆగి ఉన్నాను. ఆ గడి దాటితే గమ్యం చేరినట్లే, విషయం స్థిరపడినట్లే. కాని ఆ పాము పాతబడితే, నేను తిరిగి ఒకటో నెంబరు గడిలోకి తోసివేయబడతాను. మళ్లీ జాతకం కాపీ, అమ్మాయి ఫోటో పట్టుకుని నంబంధాల వేట ప్రారంభించాల్సి వస్తుంది.



## గుర్రం తెలివి

"మా గుర్రం తెలివిగలది. మొన్న నేను రోడ్డు మీద పడిపోయినప్పుడు పరుగెత్తికెళ్లి డాక్టర్ని తీనుకొచ్చింది!" చెప్పా డో పెద్దమనిషి.

"అలాగా! అయితే, అది చాలా తెలివిగల దన్నమాటే! పేపర్‌కు పంపకపోయావా ఈ వార్తను!"

"పంపేవాడినే, కాని అది తీనుకొచ్చింది పశువుల డాక్టర్ని!"

డా. శివ [బషీరాబాద్]

"ఏమిటో ఆలోచనలో పడినట్లున్నారు?" అన్న మూర్తిగారి ప్రశ్నకి -

"అబ్బే ఏం లేదండి." అన్నాను పొడిగా.

"ఇప్పుడే మీరు చెప్పవలసిన అవసరం లేదులెండి. ఇంటికి వెళ్లి తీరికగా ఆలోచించుకుని రేపు ఫోను చేయండి." మళ్లీ ఆయనే.

పోనీ మరో ప్రశ్న వేసి చూద్దామని.

"మీ అమ్మాయికి మీ రెంతిచ్చారో చెప్పండి" అన్నాను.

"అబ్బే అవన్నీ ఎందుకండి ఇప్పుడు" అంటూ దాటేశాడు.

విషయాన్ని ఇక సాగదీయడం అనవనరం అనిపించింది. మనకి ఉన్న 'ప్లస్' పాయింట్లన్నీ పక్కన పెట్టి, కేవలం కట్నం అనే అంశాన్ని ప్రధానంగా పెట్టుకుని, తాను చూచిన నంబంధాలలో ఒకదాని ఫైనల్ చేస్తాడని నా కనిపిస్తున్నదే కనిపిస్తోంది.


ఒక్కసారి గొంతు నరిచేనుకుని, "నేను ఒక యాభై నుండి అరవై వేల దాకా ఇవ్వగలను" అన్నాను.

"అంటే ఆడపడుచు లాంఛనాలు, అబ్బాయికి నూటు ఇవన్నీ వేరేగా ఉంటాయనే నంగతి మీకు తెలిసినదే కదా? అవిగాక మీరు ఇది ఇవ్వగలరన్నమాట."

అవును, కాదు అన్నట్లు నేను తల ఆడించాను. ఎందుకంటే చెప్పిన అంకెని మార్చే అవకాశం నాకుంది కదా?

"నరే నా కొక నెల్లాళ్లు టైమివ్వండి. మిగిలిన నంబంధాల విషయం కూడా చూనుకుని మీకు ఏ విషయమూ తెలియజేస్తాను."

ఆయన ఆ మాట అనగానే నాకు ఒక్కక్షణం కూడా అక్కడ ఉండాలనిపించలేదు. విషయాన్ని ఎందుకింతలా మనుమలు సానుస్తారో నాకు తెలియడంలేదు. అన్నీ అయ్యాయ్. నేను ఫిగర్ కూడా చెప్పకూడదనుకుంటూనే చెప్పాను. అయినా ఒక నెల టైము కావాలంటే అర్థం ఏంటి? బయటికి నేను శాంతంగా కనిపిస్తున్నా నాలోని మనిషి ఎగిరి ఎగిరి పడుతున్నాడు. పోతే పోయింది నంబంధం, మొహం వాచేలా చివాట్లు పెట్టమని నన్ను ఆదేశిస్తున్నాడు. కానీ నిగ్రహం కావాలి. సాంఘిక వ్యవస్థ కూడా మనిషి ఎలాంటి పరిస్థితులలో ఎలా ఉండాలో శాసిస్తుంది. నంబంధం అక్కరలేదు అనుకుంటే నేను గొడవపెట్టుకోవచ్చు. కానీ, ఆ తర్వాత మళ్లీ ఇంత శ్రమ వేరే నంబంధంలో పడాలి. అందుకనే



ఆగాను. "సరేనండి, ఒక నెల అయ్యాక మీకు ఫోను చేస్తాను" అని కదిలాను.

*** *** ***

నెల్లాళ్లు చాలా తొందరగానే గడిచిపోయాయి. ఇవాళ ఫోను చెయ్యాలి. నంబర్ డయల్ చేస్తుంటే ఎందుకో కొంత టెన్షన్ అనుభవించాను.

"హలో! నేను ప్రకాశరావుని మాట్లాడుతున్నాను."

"ఒక్కక్షణం లైనులో ఉండండి." మూర్తిగారి శ్రీమతి కాబోలు.

"హలో! నేను . నరసింహమూర్తిని మాట్లాడుతున్నాను."

"హలో నేను ప్రకాశరావునండి."

"నమస్కారం! బాగున్నారా?"

"అదేనండి సంబంధం గురించి ఒక నెల అయ్యాక ఫోను చేయమన్నారు కదా?"

"ఆఁ మేము మరో నాలుగు సంబంధాలు చూశామని చెప్పాను కదా? అందులో ఒకటి మా అబ్బాయి ఎంపిక చేసుకున్నాడు. అమ్మాయి ఫోటో, జాతకం మీకు ఇవాళ పోస్టులో పంపిస్తున్నాను. ఉంటానండి."

"మంచిది" అంటూ అన్యమనస్కంగా ఫోను పెట్టేశాను.

*** *** ***

జాతకాలు కుదరాలి అన్నది ఆయనే. కట్నం రేట్లు మాట్లాడింది ఆయనే. అమ్మాయి అబ్బాయికి నచ్చింది అన్నది ఆయనే. కానీ ఆఖర్న నిర్ణయం అబ్బాయి తీసుకున్నాడని తప్పుకున్నాడు. నేను అనుకున్నట్లుగానే పెద్దపాము వాతపడి ఈ వరపద సోపాన పటంలో మొదటి గడిలోకి చేరుకున్నాను. అమ్మాయి నచ్చింది, కానీ కట్నం నచ్చలేదు. దీన్నే ఒకచోట ముళ్లపూడి వెంకటరమణ "డబ్బు చేయడం" అన్నాడు. ఆకలి లేనప్పుడు అనవసరమైనవి తింటే జబ్బు చేస్తుంది. అలాగే కట్నం ఆశ ఎక్కువగా ఉన్న వారంతా డబ్బు చేసి బాధపడుతూ ఉంటారు.

"ఈ వరకట్న దురాచారం అనేది మన సంఘంలోంచిపోవడం అనేది కల్ల. మనిషిలో నైతిక మార్పు కొరవడినప్పుడు, ఎన్ని చట్టాలు ప్రవేశపెడితే ఏం లాభం? ప్రతి ఆడపిల్ల తండ్రి తన కూతురు అత్తవారింట్లో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటాడు. అది సహజం. పిల్లల ఆనందమే కదా పెద్దవారి పరమావధి. ఆ సంతోషం కోసం తన తాహదుకొద్దీ అత్తవారికి తన ఆస్తిని అందిస్తాడు. కాని ఇపుడు పరిస్థితి అలా లేదు. సంబంధాల బాలెన్స్ షీట్‌లో అబ్బాయిలు ఆస్తులయ్యారు, అమ్మాయిలు అప్పులయ్యారు. ఈ పరిస్థితి ఇంక మారదా? మారాలి. కానీ, ఎలా? నే ననుకోవడం అబ్బాయిలే ఆ మార్పు తీసుకురావాలని, తీసుకురాగలరని. పిల్లలని కన్నందుకు వారికి విద్యాబుద్ధులు నేర్పించడం అనేది తల్లిదండ్రుల కనీస బాధ్యత. అందుకని అబ్బాయికి అయిన ఖర్చుని కట్నం రూపంలో అణా పైసలతో లెఖ్ఖకట్టి ఆడపెళ్లి వారి ముక్కు పిండి వసూలు చేయటమంత నైచ్యం వేరొకటి ఉండదు.

"మనలో కొంత మంది కానీ కట్నం ఆశించకుండా వివాహాలు జరిపించిన వారున్నారు. నేను ఆలోచిస్తున్నది వారి గురించి కాదు. సంఘంలో ఎక్కువ శాతమున్న ఈ కట్న పిశాచుల గురించి. ఆ మధ్యన ఎవరో, అమ్మాయిలంతా ఒక సంఘంగా ఏర్పడి, కట్నం ఆశించే వాళ్లని మేం పెళ్లి చేసుకోం అనేదానికి కట్టుబడి ఉండటం, ఈ వరకట్నాన్ని రూపుమాపడానికి ఒక మార్గమని సూచించారు. కానీ, అది ఆచరణలో అసాధ్యం. ప్రతి పెళ్లికొడుకు ఇలా పీడించి కట్నం తీసుకోవడం అనేది ఎంతవరకు సమంజసం అని 'ఆత్మపరిశీలన' చేసుకోవాలి.

"పెద్ద కబుర్లు చెప్పడం కన్నా చిన్న పనులు చేయడం మిన్న మానవత్వమున్న మనిషైతే, ఏ ఆడపిల్ల తండ్రి ఆవేదనని అర్థం చేసుకోగలిగినా, కట్నం తీసుకునే విషయంలో తల్లిదండ్రులకు నచ్చచెప్ప గలుగుతాడు. అప్పుడే ఈ దురాచారానికి మనం చరమగీతం పాడగలుగుతాం.

"ఆ రోజు కోసం ఆశగా ఎదురుచూస్తూ, రేపట్నుంచి నేను తిరిగి ఆడబోతే "సంబంధపదసోపానం" గురించి ఆలోచిస్తూ... ఇంటిదారి పట్టాను." ●



## ఉన్నది ఒక్కడే!

"మేడమ్! ఈ రివాల్వర్ కొనండి, ఇందులో ఆరు గుళ్లుంటాయి!" అన్నాడు సేల్స్‌మన్.

"అక్కర్లేదు, నాకు ఒక్కడే మొగుడు! ఒక గుండు ఉన్నది చాలు!" అంది ఆ మేడమ్.

ఆర్. శ్రీనివాస చౌదరి [కాడుబహల్ - ఒరిస్సా]

